క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మాలిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగాల దానయ్యతో పాటు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, వీరయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, సహకార బ్యాంక్ డైరెక్టర్ పంది అవిలయ్య తండ్రి పంది పెద్ద మల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్, ఫణిగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ నాతి పద్మా వీరమల్లుగౌడ్, నాయకులు బత్తుల కరుణాకర్, వల్లాల భాను ప్రకాష్, రావుల సత్తయ్య, రమేష్, తీగుల్ల మంజుల, వెంకన్న, జూలూరి జనార్దన్, గట్టు లక్ష్మీకాంత్, మందుల వెంకన్న, సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి..

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన కుంచం ముత్తయ్య ఇటీవల మృతి చెందగా శనివారం మృతుడి కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండేటి పవన్, షఫీఉల్లా, ఫరూక్, స్వామి నాయుడు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

భానుపురి : రాష్ట్రంలోని వికలాంగులకు అందిస్తున్న పెన్షన్‌ను రెట్టింపు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపట్టిన ఉద్యమాలతోనే తెలంగాణ ప్రభుత్వం పింఛన్‌ను రూ.4116లకు పెంచిందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్నమాదిగ అన్నారు. శనివారం ఖమ్మంక్రాస్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత సతీష్ ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎండీ జహీర్ బాబా, జిల్లా నాయకులు పేరేలి బాబు, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు దైద వెంకన్న మాదిగ, పెద్ద భిక్షపతిగౌడ్, మిద్దె సైదులు, పాండవుల లింగయ్య, రాంకుమార్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులకు నేలకూలిన విద్యుత్ స్తంభాలు

నూతనకల్ : ఈదురుగాలులకు చిల్పకుంట్ల, వెంకెపల్లి గ్రామాల్లో చెట్లు విరిగిపడడంతో విద్యుత్ స్తంభాలు నేల కూలాయి. చెట్లు 11కేవీ విద్యుత్ లైన్లపై పడడంతో స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో చిల్పకుంట్ల, వెంకెపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ఆశ్రమంలో అన్నదానం

చివ్వెంల : బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు జన్మదినం సందర్భంగా దురాజ్‌పల్లి గ్రామ శివారులోని ఆలేటి ఆటం వరల్డ్ అనాథాశ్రమంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుక్కాని మన్మథరెడ్డి, చల్లమల నర్సింహ, గజ్జల వెంకట్ రెడ్డి, మీర్ అక్బర్, శివ, సంతోష్, గణేష్, క్రాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో భారీ వర్షం

అర్వపల్లి : అర్వపల్లితోపాటు జాజిరెడ్డిగూడెం మండలపరిధిలోని పలు గ్రామాల్లో శనివారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. మెరుపులతో కూడి న వర్షం గంటపాటు పడింది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు మళ్లీ ఎండ మండిపోయింది.

ఇసుక అక్రమ రవాణా ఆపాలి

నాగారం: మండలంలో ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని సామాజిక కార్యకర్త వేర్పుల సుకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని బిక్కేరు వాగు నుంచి రోజుకు సుమారు 50 నుంచి 60 ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్నాయని అన్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు.

అద్దె భవనాలు.. అరకొర వసతులు

- తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పీఏసీఎస్ కార్యాలయాలన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగింపు
- సరైన వసతులు లేక ఇబ్బందుల్లో సిబ్బంది, రైతులు
- కొన్నింటికి స్థలాల సేకరణ జరిగినా భవనాల నిర్మాణాలకు నిధుల కొరత



తిమ్మాపురంలో ఇరుకైన గదిలో కొనసాగుతున్న పీఏసీఎస్ కార్యాలయం



అర్వపల్లిలో అద్దె భవనంలో కొనసాగుతున్న పీఏసీఎస్ కార్యాలయం

అర్వపల్లి : అన్నదాతలకు నిరంతరం సేవలందించే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు పక్కా భవనాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సహకార సంఘాలు 1989లో ఏర్పడ్డాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్క చోట కూడా పక్కా భవనాల నిర్మాణం జరగలేదు. ఇరుకైన, కనీస వసతులు లేని ఇళ్లలో ఈ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పీఏసీఎస్ పాలకవర్గాలు, రైతులు, సిబ్బంది అవస్థల పాలవుతున్నారు. పక్కా భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడం, సహకార సంఘాలకు భవనాలు నిర్మించుకునే స్థోమత లేకపోవడంతో వాటి పరిస్థితి దయనీయంగా మారుతోంది.

నియోజకవర్గంలో ఇలా..

నియోజకవర్గంలోని తుంగతుర్తి, తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, నూతనకల్, మద్దిరాల, నాగారం మండలాల్లో ఐదు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉన్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో అర్వపల్లి, తిమ్మాపురంలలో రెండు సహకార సంఘాలు ఉన్నాయి. అలాగే తిరుమలగిరిలో(తొండ) ఒక సంఘం ఉంది. నూతనకల్‌లో పీఏసీఎస్, తుంగుతుర్తిలో ఎఫ్ఏసీఎస్ సంఘాలు పనిచేస్తున్నాయి. నాగారం, మద్దిరాల కొత్త మండలాల్లో ఇంత వరకు పీఏసీఎస్‌లు ఏర్పాటు కాలేదు. అయితే ప్రస్తుతం ఉన్న సంఘాల్లో ఎక్కడా సొంత భవనాలు లేవు. అన్ని అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. ముఖ్యంగా ప్రతి సీజన్‌లో ఎరువులు, విత్తనాలు వచ్చినప్పుడు వాటిని ఉంచడానికి ప్రస్తుతం ఉన్న అద్దె భవనాలు సరిపోక వీటికోసం ప్రత్యేకంగా అదనపు భవనాలను అద్దెకు తీసుకొని వాటిలో ఉంచి రైతులకు విక్రయిస్తున్నారు. ప్రతిసీజన్‌లో ఇలాంటి పరిస్థితి నెలకొంటుంది. ఈ అద్దె గదుల్లో కనీస వసతులు కొరవడటంతో కార్యాలయాల నిర్వహణ కష్టంగా మారుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం సహకార సంఘ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని పాలకవర్గాలు, రైతులు, సిబ్బంది కోరుతున్నారు.

స్థలాలు ఉన్నా భవన నిర్మాణం జరగడం లేదు



పీఏసీఎస్ కార్యాలయ భవన నిర్మాణానికి జాజిరెడ్డిగూడెం, అర్వపల్లిలలో రెండు చోట్ల స్థలాలను సేకరించారు. అర్వపల్లిలో నిర్మించుటకు తీర్మానం కూడా జరిగింది. ప్రస్తుతం అద్దె భవనంలో కార్యాలయం నడుస్తోంది. వెంటనే సొంత భవనాన్ని నిర్మించాలి.

– శిగ నసీర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్, జాజిరెడ్డిగూడెం

ఇరుకైన గదిలోనే కార్యాలయం నిర్వహణ



తిమ్మాపురంలోని సహకార సంఘం కార్యాలయాన్ని ఇరుకైన అద్దె గదిలోనే నిర్వహిస్తున్నారు. ఇక్కడ భవన నిర్మాణం కోసం పశువైద్యశాల పక్కనే స్థలాన్ని సేకరించారు. ఆ స్థలంలో పక్కా భవనాన్ని నిర్మించాలి.

– నోముల రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్, తిమ్మాపురం

ఆరు గుంటల స్థలాన్ని సేకరించాం



తిమ్మాపురంలో పీఏసీఎస్ భవన నిర్మాణం కోసం గతంలో ఆరు గుంటల స్థలాన్ని సేకరించడం జరిగింది. భవన నిర్మాణం కోసం ప్రతిపాదన పంపిస్తాం. భవనం నిర్మించే బడ్జెట్ సహకార సంఘంలో లేదు. వేరే ఏ పథకంలోనైనా నిర్మించుటకు నిధులు మంజూరు కావాల్సి ఉంది.

– సత్యనారాయణ, సీఈఓ, తిమ్మాపురం

రాజీమార్గంతో సమస్యలు పరిష్కరించుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి శాలిని

తుంగతుర్తి : రాజీ మార్గంతో సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శాలిని అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జూనియర్స్ సివిల్ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు గుగులోతు రాజారాం, ప్రతాప్, న్యాయవాదులు తాల్లపల్లి సత్యనారాయణ, రణధీర్, వెంకటేశ్వర్లు, హరిచరణ్, చంద్రమౌళి, సతీష్, పూల్‌సింగ్, రవికుమార్, నాగరాజు, బాలకృష్ణ, వజీర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామి ఉత్సవాలు ప్రారంభం



వేడుకల్లో పాల్గొన్న గౌడలు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయంలో శనివారం సురమాంబ–శ్రీకంఠమహేశ్వర స్వామి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. గౌడలు మాలధారణ వేసి గౌడ పురాణ కథను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి

సాక్షి ఎఫెక్ట్..



కొమ్మాలలో కాంటా అయిన ధాన్యాన్ని లారీలో లోడింగ్ చేస్తున్న హమాలీలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలపరిధిలోని కొమ్మాల గ్రామంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను అధికారులు ఎట్టకేలకు పూర్తి చేశారు. రెండు నెలల నుంచి ధాన్యం కొనుగోళ్లు జరగక, లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతుండటంతో ఈ విషయంపై సాక్షిలో ‘అన్నదాతకు తప్పని పడిగాపులు’ అనేక శీర్షికన కథనం ప్రచురితం అయ్యింది. దీంతో వెంటనే సంబంధిత శాఖల అధికారులు స్పందించారు. సుమారు 21,500బస్తాల ధాన్యం కేంద్రంలో ఉండగా వెంటనే దానిని కాంటాలు వేయించి మిల్లులకు ఎగుమతి చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు ఇంకా 700బస్తాల వరకు ఎగుమతి కావాల్సి ఉంది. ఆదివారం వరకు ఎగుమతి ప్రక్రియ పూర్తి చేసి కేంద్రాన్ని మూసి వేస్తామని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ సీఈఓ మేడబోయిన రామస్వామి తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



భానుపురి : సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

భానుపురి : దివ్యాంగుల పెన్షన్‌ను మరో వెయ్యి పెంచడాన్ని హర్షిస్తూ సూర్యాపేట జిల్లాకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ అనుబంధ వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పింఛన్లు రూ.3116 నుంచి రూ.4116లకు పెంచడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ నయీమ్, ఏలే జానయ్య, శ్రీనివాస్ చారి, వల్లపు లింగయ్య, ఖయ్యుం పాషా, మల్సూర్, కుర్ర నాగయ్య, బైరు వెంకన్న, రవికుమార్, ఫరీద్ బాబా, అఖిల్, జానీ, సుల్తాన్‌పూర్, గురునాథ్, శ్రీనివాస్, రాజశేఖర్, రామ్‌కుమార్, సాయి పాల్గొన్నారు.

తుంగతుర్తి : సీఎం కేసీఆర్ దివ్యాంగులకు పింఛన్ల పెంపు నిర్ణయం తీసుకోవడం మానవీయతకు నిలువెత్తు నిదర్శనం అని సర్పంచ్ నల్లు రామచంద్రరెడ్డి అన్నారు. శనివారం గానుగుబండలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సూర్యతండాలో సుపరిపాలన దినోత్సవం సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, కుశలవ రెడ్డి, సర్పంచ్ యాకు నాయక్, శ్రీహరి, దుర్గయ్య, మధు, ఉపేందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : దివ్యాంగుల పింఛన్‌ను మరో వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దుగ్యాల రవీందర్ రావు, అశోక్‌రావు, దండె శ్రీనివాస్, రాంపాక వెంకన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : పెన్షన్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ దివ్యాంగులు శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల సంఘం రాష్ట్ర నాయకుడు నేంద్ర మల్లారెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డిలు మట్లాడారు. దివ్యాంగులకు రూ. 3116 పెన్షన్‌ను రూ.4116లకు పెంచడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బద్దం వెంకట్ రెడ్డి, వికలాంగుల హక్కుల సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మారెడ్డి నవీన్‌రెడ్డి, బాణాల వీరారెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : గానుగుబండలో..



నూతనకల్‌లో..

బీఆర్ఎస్ లబ్ధి కోసమే దశాబ్ది ఉత్సవాలు

- ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ పిడమర్తి రవి

అర్వపల్లి : రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్వహించడం బీఆర్ఎస్ లబ్ధి కోసమేనని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ పిడమర్తి రవి విమర్శించారు. అర్వపల్లిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలతో పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని చెప్పారు. ఉత్సవాల పేరుతో వందల కోట్లు వృథా చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను మరిచిపోవడం ప్రభుత్వానికి తగదన్నారు. హైదరాబాద్‌లోని ఓయూలో ఈనెల 18న జరిగే తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మీసాల మహేష్, ఆకారపు మణికుమార్, పేరాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి

మునగాల: జాతీయ రహదారి వెంట ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. శనివారం తన అమ్మమ్మ గ్రామం ముకుందాపురం వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్, స్టాప్ బోర్డులు, బారికేడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజకీయాలకతీతంగా గ్రామపెద్దలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముకుందాపురంలో ఈ నెల 14న నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున జాతీయ రహదారిపై ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో జాతీయ రహదారి పక్కన శివాలయం నిర్మాణానికి ఉద్యోగస్తులు, ఎన్ఆర్ఐలు, రైతులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి, నర్రా సత్యనారాయణరెడ్డి, ముస్కుల సైదిరెడ్డి, ముస్కుల గోవిందరెడ్డి, రెణబోతు అప్పిరెడ్డి, నర్రా ఇంద్రశేఖర్ రెడ్డి, బోళ్ల వెంకటరెడ్డి, విలాసకవి రాజు, ఆర్.శ్రీనివాసరెడ్డి, సీతరామిరెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ఊరేగింపు

చిలుకూరు : మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 12న ప్రతిష్ఠాపన చేయనున్న ధ్వజస్తంభాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయ ప్రాంగణంలో ఉంచారు. ఆదివారం పూజలు, సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, ఆంజనేయస్వామివారి విగ్రహాల ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.



ధ్వజస్తంభాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం



సూర్యాపేట రూరల్ : కాసరబాదలో వేడుకల్లో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట రూరల్ : బాలెంలలో బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి

సూర్యాపేట రూరల్ : ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. కాసరబాదలో స్వాతంత్ర్య సమరయోధులు, కీర్తిశేషులు వాసా లింగయ్య–లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు వాసా కృష్ణకమల్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ ఊర ముత్యాలమ్మ ఆలయంలో శనివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో జెడ్పీటీసీ జీడి భిక్షం, సర్పంచ్ కొల్లు రేణుక నరేష్, ఎంపీటీసీ బంటు సైదులు, నాగమ్మ, ఉప సర్పంచ్ కోతి గోపాల్ రెడ్డి, రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాలెంలలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని బాలెంల గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవాల్లో శనివారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడి భిక్షం, వంగాల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రామసాని రమేష్ నాయుడు, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస నాయుడు, ఉప సర్పంచ్ చొగోని సతీష్ కుమార్ గౌడ్, మామిడి తిరుమలేష్, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలని వినతి



సూర్యాపేటలో మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న విద్యావలంటీర్లు

సూర్యాపేటటౌన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తమను రెన్యువల్ చేసి విధుల్లోకి తీసుకోవాలని విద్యావలంటీర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అతి తక్కువ వేతనంతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ విద్యావలంటీర్లుగా కొనసాగామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విధుల్లోకి తీసుకొని తమకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘం నాయకులు మల్లెపాక యాకయ్య, ఆర్.వసంత, మల్లేశ్వరి, వీరేష్, బుచ్చిమల్లు, అవిలయ్య, లింగన్న, గంగాధర్, వినోద, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

నేడు తాటిపాములలో రచ్చబండ

తిరుమలగిరి : తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలగిరి మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రచ్చబండ కార్యక్రమానికి టీపీఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు శిగ శివయ్య మరణించడంతో మృతుడికి శనివారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే నివాళులర్పించిన వారిలో సీపీఎం సీనియర్ నాయకుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మండల నాయకులు వజ్జె వినయ్‌యాదవ్, శిగ వెంకన్న, అబ్బులు, వజ్జె సైదయ్య, చెన్నబోయిన వీరయ్య, పగిడిమర్రి శేఖర్, కొమ్ము విజయ్, శిగ శ్రీను, రవి, శ్రీకాంత్, రవికుమార్, సూరు యాదగిరి ఉన్నారు.

గౌడలపై చిన్నచూపు తగదు



భానుపురి : మాట్లాడుతున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ ప్రభుత్వానికి గౌడ కులస్తులపై చిన్నచూపు తగదని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్ అన్నారు. శనివారం నెమ్మికల్‌లో నిర్వహించిన గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల్లో అత్యధికంగా ఉన్న గౌడలకు రాజకీయ పదవులు ఇవ్వడంలో వివక్ష చూపిన ప్రభుత్వం, రుణాల మంజూరులోనూ అదే కొనసాగిస్తోందన్నారు. ప్రభుత్వం బీసీ రుణాలు అందించే జాబితాలో గౌడలను చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి చెవుగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు బిక్కి బుచ్చయ్యగౌడ్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, దంతూరి సోమన్న, కప్పల రామ్మూర్తిగౌడ్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, తాడూరి సైదులు గౌడ్, చెవుగాని వెంకన్నగౌడ్, జిల్లా కోశాధికారి పంతంగి రామ్మూర్తి, ఆత్మకూరు మండలం అధ్యక్షుడు జలగం మల్లేష్‌గౌడ్, శిగ జానయ్య గౌడ్ పాల్గొన్నారు.

భానుపురి : బీసీ కులాలకు ఆర్థిక చేయూతనందించే రూ.1లక్ష పథకాన్ని రాష్ట్రంలోని గీత కార్మికులకు వర్తింపజేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్గూరి గోవింద్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణంలోని తాళ్లగడ్డ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో పట్టణంలోని గీత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం గీత కార్మికులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. గీతకార్మికులను ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి కులవృత్తిని నిర్లక్ష్యానికి గురి చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గునగంటి కృష్ణ, సూర్యాపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం మాజీ డైరెక్టర్ రాపర్తి సత్తయ్య, పాడిశెట్టి వెంకన్న, రాపర్తి నాగయ్య, నర్సింగ్ నాగయ్య, రాపర్తి లచ్చయ్య, రాపర్తి లింగయ్య, పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా సుపరిపాలన దినోత్సవం



తిరుమలగిరిలో ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మద్దిరాలలో ర్యాలీ..

తిరుమలగిరి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్, వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీలత, సరళ, జ్యోతి, సరిత, ప్రియలత, నాయకులు షకీల్, నరోత్తమ్‌రెడ్డి, రాములు, లక్ష్మణ్, సందీప్, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అర్వపల్లి, రామన్నగూడెం, బొల్లంపల్లి, వేల్పుచెర్ల, కోమటిపల్లి, ఉయ్యాలవాడ, సూర్యానాయక్‌తండా, నాణ్యతండాల్లో శనివారం సుపరిపాలన దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీఓ ఉపేందర్‌రావు, సర్పంచ్‌లు బి.సునీతరామలింగయ్య, పీరమ్మ, సుజాత, కరుణాకర్, బుచ్చయ్య, స్వాతి, మాణిక్యం, నర్సయ్య, కార్యదర్శులు మాగి నాగయ్య, శ్రీనివాసరాజు, రాజశేఖర్‌రెడ్డి, కావ్య, లింగయ్య, పర్వీన, కృష్ణవేణి, ప్రజలు పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు ర్యాలీ తీశారు. అనంతరం ఎంపీపీ కూరం మణి వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ శోభారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : నూతన మండల ఏర్పాటుతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ అయ్యాయని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీశారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు మల్లు కపోత్తంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ పాల్గొన్నారు.



అర్వపల్లిలో ర్యాలీలో పాల్గొన్న నాయకులు